RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు

సంప్రదించండి

7382966665
7382566600

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 120 బుధవారం, ఫిబ్రవరి 26 2025 , పేజీలు - 4 వెల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH

- శివరాత్రి జాతరకు ఆలయలు ముస్తాబు
- సర్వాంగ సుందరంగా వేములవాడ
- ధర్మపురి క్షేత్రంలో ప్రత్యేక ఏర్పాట్లు
- శివరాత్రి వేడుకలకు సిద్దంగా వేయిస్తంభాల గుడి
- కాకతీయ కళాసంస్కృతికి నిలయం త్రికూటాలయం
- కొమురవెల్లిలో శివరాత్రి వేడుకలు
- ప్రత్యేక ఆకర్శణగా నిలవనున్న పెద్దపట్నం
- శివరాత్రి ఉత్సావాలకు ఏడుపాయల సిద్దం
- పెద్ద ఎత్తున ఉత్సవాల నిర్వహణ
- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు
- శివరాత్రికి ముస్తాబైన కాళేశ్వరం
- కాళేశ్వరుణ్ని దర్శిస్తే ముక్తి తథ్యం




**వేములవాడ,ఫిబ్రవరి25:** ప్రముఖ శైవ పుణ్యక్షేత్రం వేములవాడ రాజరాజేశ్వరస్వామివారి దేవస్థానం మహాశివరాత్రి జాతర ఉత్సవాలకు సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు ప్రారంభమయ్యాయి. శివరాత్రి సందర్భంగా 3 రోజులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం ఆచారంగా వస్తోంది. స్థానిక ఎమెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక శ్రద్దతో కార్యక్రమాలు పర్యవేక్షించారు. శివరాత్రి సదర్భంగా రాత్రి 9 గంటలకు నిశిపూజ, అనంతరం మహాశివరాత్రి పూజలు నిర్వహిస్తారు. ఈ క్రమంలో ఆలయంలో ఆర్జిత సేవలు రద్దు చేశారు. ఏటా శిరాత్రి జాగారం కోసం వేలాదిగా భక్తులు తరలివస్తారు. వారి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇవో తెలిపారు. అలాగే రాజన్నను దర్శించుకునే భక్తులు రాజన్న ప్రసాదాలపై అంతే మక్కువ చూపుతారు. మహాశివరాత్రి జాతరకు రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాలనుంచి మూడు నుంచి నాలుగు లక్షల మంది వస్తారన్న అంచనాలో అధికార యంత్రాంగం ఉంది. భక్తులకు రాజన్న లడ్డూ ప్రసాదం అందించేందుకు ఏర్పాట్లు చేసారు. పెద్ద ఎత్తున లడ్డూ ప్రసాదాన్ని అందుబాటులో ఉంచేందుకు చర్యలు



తీసుకున్నారు. మహాశివరాత్రి జాతరకు వచ్చే భక్తులకు స్వామివారి ప్రసాదం అందుబాటులో ఉండేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. మహాజాతర కోసం భారీ ఏర్పాట్లు చేపట్టారు. ఇందులో భాగంగా రాజరాజేశ్వరస్వామివారి ఆలయంతోపాటు అనుబంధ ఆలయాలకు రంగులు వేసి విద్యుద్దీపాలతో అలంకరించారు. యాత్రికుల సౌకర్యార్థం ఆలయ అధికారులు విస్తృతస్థాయిలో ఏర్పాట్లు చేశారు. గతంలో ఎదురైన అనుభవాలను దృష్ట్యా మెరుగైన ఏర్పాట్లు చేపట్టాలనే లక్ష్యంతో పనులను దాదాపుగా పూర్తి చేశారు. ఉత్సవాల్లో ఇబ్బందులు తలెత్తకుండా చూసేందుకు ప్రత్యేక అధికారులను నియమించారు. వివిధ ప్రాంతాలలో బాధ్యతలు కేటాయించారు.

మిగతా 2లో...



ఎన్నోఏళ్ల కల నెరవేరబోతున్న వేళ..

## మార్చి 1 నుంచే కొత్త రేషన్‌కార్డులు

**హైదరాబాద్,ఫిబ్రవరి25:** ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్తను అందించింది. గత పదేళ్లకు పైగా అన్ని అర్హతలు ఉన్న తెల్లరేషన్‌కార్డు లేకపోవడంతో అనేక మంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్‌కార్డులు ఇస్తామని హామీ ఇచ్చింది. ఆ హామీ మేరకు మార్చి ఒకటి నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు రేవంత్ రెడ్డి సర్కార్ ప్రకటించింది. మార్చి ఒకటిన ఒకే రోజు లక్ష కార్డులు

మిగతా 2లో...



## చికెన్‌గున్యా వ్యాక్సిన్ తయారీకి బయోలాజికల్ -ఈఫార్మా బవేరియన్ నార్డిక్ కంపెనీతో ఒప్పందం

**హైదరాబాద్,ఫిబ్రవరి25:** చికెన్ గున్యా వ్యాధి నివారణ కోసం బయోలాజికల్-ఈఫార్మా బవేరియన్ నార్డిక్ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకున్నది. పేద, మధ్య తరగతి ఆదాయం ఉన్న దేశాలకు.. చికెన్ గున్యా


మిగతా 2లో...

ఎన్నికల హామీలన్నీ

## అమలు చేస్తాం


- వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని గట్టెక్కిస్తున్నాం
- సకాలంలో పెన్షన్లు, జీతాలు చెల్లిస్తున్నాం
- త్వరలోనే డిఎస్సీ కూడా నిర్వహిస్తాం
- గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానంలో సిఎం చంద్రబాబు

**అమరావతి,ఫిబ్రవరి25:** ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రతి హామీని తప్పకుండా అమలు చేసి తీరుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని ఇప్పుడిప్పుడే బయటకు తెస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో సీఎం మాట్లాడారు. తల్లికి వందనం సహా.. అనేక పథకాల అమలును ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. తల్లికి వందనం పథకం అమలు వ్యవహారంపై మాట్లాడిన సీఎం.. ఈ పథకాన్ని మే నెలలో అమలు చేస్తామని చెప్పారు. ఇంట్లో



ఎంత మంది పిల్లలు ఉన్నా.. పథకాన్ని అమలు చేస్తామన్నారు. మే నెలలో ఈ పథకం డబ్బులు ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని చెప్పారు. రైతుకు భరోసా కల్పించే విషయంలో తాము చెప్పినట్లుగానే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామన్నారు సీఎం. అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా కేంద్రం ఇచ్చే కిసాన్ సమ్మాన్ నిధి యోజన

మిగతా 2లో...

గల్లంతైన వారి

## రక్షణకు చర్యలు

ప్రమాదవశాత్తు ఘటనలపై విమర్శలు తగవు - మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

**నల్లగొండ,ఫిబ్రవరి25:** ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ప్రమాదం చోటు చేసుకుని మూడు రోజులు గడుస్తుంది. టన్నెల్‌లో గల్లంతైన ఎనిమిది మంది ఆచూకీపై ఇంకా స్పష్టత లేదు. రెస్క్యూ టీమ్స్ పలుమార్లు టన్నెల్‌లోకి వెళ్లి ముందుకు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో తిరిగి వచ్చాయి. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రెస్క్యూ విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధిని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. టన్నెల్‌లో చిక్కుకున్న వారిని క్షేమంగా తిరిగి తీసుకురావడానికి సర్వ శక్తులా ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. దేశంలో అత్యంత నిపుణులైన 10 ఏజెన్సీలు ఈ రెస్క్యూలో పనిచేస్తున్నాయి.. ఇండియన్ ఆర్మీ, ఇండియన్ నేవీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సింగరేణి, జియాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, నేషనల్ రిమోట్ సెన్సింగ్ అన్నీ కలిసి పనిచేస్తున్నాయని మంత్రి ఉత్తమ్ తెలిపారు.ముఖ్యమంత్రి కూడా ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు..

మిగతా 2లో...

ట్రిలియన్ డాలర్ల ఆర్థికశక్తిగా

## తెలంగాణ



### బయో ఏషియా సదస్సుతలో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,ఫిబ్రవరి25:** ప్రతి ఏటా నిర్వహించే బయో ఏషియా సదస్సు హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ లైఫ్ సైన్సెస్ రాజధానిగా నిలబెట్టిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హెల్త్ కేర్ రంగం భవిష్యత్త్ నిర్దేశించటం తోపాటు ప్రపంచానికే మార్గదర్శనం చేసేలా బయో ఏషియా దేశ విదేశాలను ఆకర్షిస్తోందని చెప్పారు. దీని ద్వారా అంతర్జాతీయ స్థాయిలో పేరు పొందిన ఫార్మా, హెల్త్ కేర్, లైఫ్ సైన్స్, బయోటెక్ కంపెనీలు ఎన్నో హైదరాబాద్ నుంచి పనిచేస్తున్నాయని సీఎం చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌లో నిర్వహించిన బయో ఏషియా-2025 కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..'రాబోయే 10 సంవత్సరాలలో తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అందుకే పరిశోధనలు, కొత్త ఆవిష్కరణలను అందించే సంస్థలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోంది.

మిగతా 2లో...



## తెలంగాణకు ఎక్కడ అడ్డుపడ్డానో రుజువు చేయగలవా

- సిఎం వ్యాఖ్యలపై మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

2లో

మండలిలో వైసిపి ,టిడిపిల మధ్య

## మాటల యుద్ధం

తిప్పికొట్టిన మంత్రి లోకేశ్

**అమరావతిఫిబ్రవరి25:** ఏపీ శాసనమండలిలో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాల తీర్మానంపై చర్చలో భాగంగా కూటమి, వైసీపీ ఎమ్మెల్సీల మధ్య రగడ చోటు చేసుకుంది. వాడీ వేడీ చర్చ జరగింది. అధికార పార్టీ తీరును ఎమ్మెల్సీ వదురు కళ్యాణి ఎండగట్టారు. హామీలు ఇచ్చి అమలు చేయలేదని, వలంటీర్లను తొలగించారని,

మిగతా 2లో...

రాష్ట్రంలో వ్యవసాయ అత్యయిక

## పరిస్థితి ప్రకటించాలి

- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ డిమాండ్



**హైదరాబాద్,ఫిబ్రవరి25:** గడచిన 48 గంటల్లో రాష్ట్రంలో ఏడుగురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారని,

మిగతా 2లో...

హైదరాబాద్‌లో మోగుతున్న

## డేంజర్ బెల్స్



- గాలిలో తగ్గుతున్న నాణ్యత ప్రమాణాలు
- 24న ఏకంగా 431 ఏక్యూఐ నమోదు
- సనత్‌నగర్‌లో పరిస్థితులు మరీ దారుణం

**హైదరాబాద్,ఫిబ్రవరి25:** హైదరాబాద్ డేంజర్ బెల్స్ మోగుతున్నాయి. ఇప్పటికే దేశ రాజధాని ఢిల్లీలో వాయుకాలుష్యంతో.. పరిస్థితి ఆందోళనకరంగా మారగా.. ఇప్పుడు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలోనూ ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. ముఖ్యంగా.. సనత్‌నగర్‌లో పరిస్థితులు మరీ దారుణంగా

మిగతా 2లో...

# దొంగను అరెస్టు చేసిన పోలీసులు

### కత్తితో బెదిరించి పుస్తెలతాడు లాక్కున్నాడు ఆ సమయంలో గమనించిన స్థానికులు తాగుడుకు అలవాటు పడి దొంగతనాలు దొంగను అరెస్టు చేసిన పోలీసులు



**మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్:**నంగునూరు మండల కేంద్రానికి చెందిన సొప్పరి సుగుణ,భర్త బాలకిషన్, మనవడు తో కలిసి తిమ్మారెడ్డిపల్లి శివారులో గల సార్లవాడలో చుట్టాల ఇంట్లో జరిగే దుర్గమ్మ పండగకు వచ్చి సోమవారం తిరిగి తన ఊరు వెళ్లడానికి గాను కొమరవెల్లి కమాన్ వద్ద ఉన్న ఆర్టీసీ బస్టాండ్ కు నడుచుకుంటూ వస్తున్న క్రమంలో తాగుడుకు అలవాటు పడిన నంగునూరు మండలం సిద్దన్నపేట గ్రామానికి చెందిన కుంకటి తిరుపతి తండ్రి యాదయ్య అనే యువకుడు సుగుణ ఒక్కతే వస్తున్న విషయం గమనించి ఆమెపై దాడి చేసి కత్తితో బెదిరించి పుస్తెలతాడు లాక్కున్నాడు ఇది గమనించిన స్థానికులు కొందరు నిందితుడు తిరుపతిని పట్టుకొని కొడుతుండగా వారి నుండి తప్పించుకొని పారిపోయి ఆ రాత్రి కొమురవెల్లిలో సత్రం నందు పడుకుని, దొంగిలించిన బంగారాన్ని అమ్ముకుందామని ఉద్దేశంతో మంగళవారం ఉదయం సుమారు ఆరున్నర సమయంలో కొమరవెల్లి కమాన్ వద్ద రాజీవ్ రహదారి దగ్గరకు చేరుకున్నాడు అదే సమయంలో వాహనాలు తనిఖీ చేస్తున్న కుకునూరుపల్లి పోలీసులకు అనుమానస్పదంగా కనపడటంతో పట్టుకొని విచారించగా విషయం అంతా చెప్పాడని, అతడి వద్ద నుండి మూడున్నర తులాల బంగారాన్ని, ఒక కత్తి, మొబైల్ ఫోను స్వాధీనం చేసుకుని నిందితుని జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు గజ్వేల్ ఎసిపి పురుషోత్తం, తొగుట సిఐ లతీఫ్, కుకునూరు పల్లి ఎస్ఐ శ్రీనివాస్ లతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ దొంగతనం కేసును చేదించడానికి చాకచక్యంగా వ్యవహరించి నిందితున్ని పట్టుకున్న కానిస్టేబుల్ రమేష్, మహిపాల్, చెంద్రం, రత్నాకర్ లను అభినందిస్తూ రివార్డ్స్ ప్రకటించాల్సిందిగా సిపి అనురాధ కు ప్రపోజల్స్ పంపిస్తున్నట్టు ఏసిపి తెలిపారు.

# పేదలకు అందని వైద్యం

### నేషనల్ బంజారా మిషన్ ఇండియా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు రవి రాజ రాథోడ్



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ :**సర్కార్ వైద్యం పేదలకు అందని ద్రాక్షగా మారింది. రాష్ట్రంలోని ఏ దవాఖాన చూసిన ఏమున్నది గర్వకారణం అన్నట్టు ఉన్నది. వైద్యులు, సిబ్బంది కొరత తీవ్రంగా వేధిస్తున్నది. ఉన్న వైద్యులు, సిబ్బంది సైతం సమయపాలన పాటించక పోవడంతో రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. యంత్రాలు పనిచేయక పేదలకు సరైన సేవలు అందడం లేదు.మధ్యతరగతి ప్రజలు కార్పొరేట్ వైద్యంలో తొలి తనిఖీ, పరీక్షలు, బెడ్చార్జీలు కుటుంబ భారంతో తట్టుకోలేకున్నారు. దీనికి తోడు ఈమధ్య మందుల ధరలు విపరీతంగా పెరిగినవి. జన రిక్లో అన్ని ఉండవు. ఈ పరిస్థితుల్లో కొందరు ప్రత్యామ్నాయ మార్గాలు చూస్తున్నారు. కొన్ని వ్యాధులకు ఆయుర్వేదం కుదరదు. ఆరోగ్యశ్రీ కి దాని విధానాలు సరిపడాలి. గ్రామం నుండి వైద్యశాలలు దూరంగా ఉంటాయి. ఈ లోగా అవగాహన లేక కొన్ని వ్యాధులు ముదిరి ఒక్కసారి సీరియస్ అవుతోంది. ప్రభు త్వ వైద్య శాఖల సేవలు, మందుల సరఫరా, సిబ్బంది అందు బాటు బాగా పెరగాలని రవి రాజ్ రాథోడ్ అన్నారు. వార్డులో గదులు, నీటి సరఫరా, వాతావరణం చక్కగా ఉంటే రోగులకు తక్కువ కాలంలో స్వస్థత నమ్మకం పెరుగుతుంది. ఈ దిశలో ప్రభుత్వం ప్రజా వైద్యానికి వనరులు పెంచితే సమాజంలో వారు బయటి ప్రైవేటు పనులు చేయుటకు సిద్ధం కాగలరు. ఆరోగ్యమే మహాభాగ్యం అని రవి రాజ్ రాథోడ్ అన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి భారీ విజయం కాయం

### కాంగ్రెస్ తోనే నిరుద్యోగులకు న్యాయం కాంగ్రెస్ ఆరు గ్యారంటీలే ఎమ్మెల్సీని గెలిపిస్తాయి చెరుకు శ్రీనివాస్ రెడ్డి మరియు టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మాటీ సాంబయ్య



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట,ఫిబ్రవరి 25** :కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన విధానం, నిరుద్యోగుల పట్ల చిత్తశుద్ధి ఆరు గ్యారంటీలే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి (ఆల్ ఫోర్స్) నీ భారీ మెజార్టీతో గెలిపిస్తాయి అని అన్నారు.. ఈ సందర్భంగా చేగుంట మండల కేంద్ర పరిధిలో ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మోడల్ స్కూల్లో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పాలన విధానం ఒక్కొక్కటిగా అమలవుతున్న అరుగ్యారంటీలు ప్రభుత్వం ఏర్పడగానే నిరుద్యోగుల పట్ల కనబర్చిన ప్రభుత్వ చిత్తశుద్ధిలే నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్, కరీంనగర్ ఎమ్మెల్సీ పట్టా భద్రుల కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వూట్కూరి నరేందర్ రెడ్డి ని భారీ మెజారిటితో గెలిపిస్తాయి అని అందుకు ప్రతి కార్యకర్త పట్ట భద్రుల ఇంటి తలుపు తట్టి ప్రభుత్వం భావి తరాల కోసం చేస్తున్న కృషినీ వారికి వివరించి పోలింగ్ కేంద్రనికి సమయానికి చేరుకొని కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించి భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ కి, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి కానుక గా ఇవ్వాలని కార్యకర్తలకు సూచించారు అంతే కాకుండా ఈ బిఆర్ఎస్ నాయకులు హరీష్ రావ్ చెప్పే మాటలు నమ్మవద్దని వాళ్ళ అవినీతి కేసులు మాపి చేసుకోవడానికే బిఆర్ఎస్ అభ్యర్థి నీ పోటీలో ఉంచకుండా కేంద్రం లో వున్నా బీజేపీ కి సపోర్ట్ చేస్తున్నారని వారు మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్ మాజీ ఎఎంసి చైర్మన్ రజక ప్రవీణ్ కుమార్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ హుస్సేమ్ ఒద్దిన్ కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్ మండల యువజన అధ్యక్షులు మోహన్ నాయక్, ఉపాధ్యక్షులు బోయినీ శ్రీకాంత్,యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్,మాజీ సర్పంచ్ జగన్ గౌడ్,మాజీ సర్పంచ్ బాగ్యరాజ్,సేవాదళ్ నాయకులు పుర్ర ఆగం,చింతాకుల లింగం, కావేటి భిక్షపతి, సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

### రాష్ట్రంలో వ్యవసాయ అత్యయిక పరిస్థితి ప్రకటించాలి

రాష్ట్రంలో వ్యవసాయ అత్యవసర పరిస్థితి ప్రకటించాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ డిమాండ్ చేశారు.ఎస్-ఎల్బీసీ వద్ద ప్రమాదం జరిగి ఎనిమిది మంది కార్మికులు సొరంగంలో చిక్కుకున్నారని, రాష్ట్రంలో ఇటువంటి పరిస్థితులు ఉంటే సీఎం రేవంత్ రెడ్డి మాత్రం ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్నారని, గాల్లో చక్కర్లు కొడుతున్నారని విమర్శించారు. ఇప్పటి వరకు 35 సార్లు దిల్లీ వెళ్లిన రేవంత్ రెడ్డి చేసిందేమిటి.. తాజాగా 36వ సారి వెళ్లి చేసేదేమిటని ప్రశ్నించారు. కనీసం మంత్రివర్గ విస్తరణ కూడా చేసుకోలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. అధికార పార్టీని వదిలిపెట్టి ప్రతిపక్ష పార్టీలో.. హస్తం నేతలు, కార్యకర్తలు చేరుతున్నారంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వ పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవచ్చని కేటీఆర్ అన్నారు.

### ఎన్నికల హామీలన్నీ అమలు చేస్తాం

రూ. 6000, రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.14 వేలు కలిపి మొత్తం రూ. 20వేలు ఇస్తామన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన ప్రతిదీ అమలు చేస్తామని ముఖ్యమంత్రి మరోసారి ఉద్ఘాటించారు. ఇక దివ్యాంగులకు రూ. 3 వేల నుంచి రూ. 6 వేలు పింఛను పెంచామన్నారు. సాధారణ పింఛన్‌ను రూ. 3 వేల నుంచి 4 వేలకు పెంచామన్నారు. రూ. 33 వేల కోట్ల రూపాయలు ప్రతి సంవత్సరం పింఛన్లు ఇచ్చే దేశంలోనే ఏకైక కార్యక్రమం ఇది అని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఎన్ని కష్టాలు ఉన్నా గవర్నమెంట్, రిటైర్డ్ ఎంప్లాయిస్ అందరికీ సమయానికి జీతాలు ఇస్తున్నామని, ఈ విషయాన్ని గర్వంగా చెబుతున్నామని సీఎం చెప్పారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక.. అన్న క్యాంటిన్లు మూసేశారని.. ఇప్పుడు తాము తిరిగి ప్రారంభించామన్నారు. పేదలకు దీపం కార్యక్రమం ద్వారా 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామని హామీ ఇచ్చామని.. ఆ హామీని అమలు చేస్తున్నట్లు సీఎం ప్రకటించారు. ఈ పథకం ద్వారా 93 లక్షల మందికి దీపం 2 అందుతోందన్నారు. వచ్చే విద్యాసంవత్సరానికి డీఎస్సీ సెలక్షన్ పూర్తి చేసి బడులు తెరుస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఇక మత్స్యకారులకు సైతం అండగా ఉంటామని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. మత్స్యకారులకు రూ. 20 వేలు ఇస్తామన్నారు. ప్రతి సంవత్సరం వారికి హాలిడే ఇస్తామని.. ఆ హాలిడే కంటే ముందుగానే ఆర్థిక సాయం చేసి ఆదుకుంటామన్నారు. వైకాపా హయాంలో జరిగిన సభ కౌరవ సభ. కౌరవసభను గౌరవసభ చేశాకే అసెంబ్లీలో అడుగుపెడతానని శపథం చేశా. గౌరవసభను అవమానించే పార్టీ ఇవాళ అసెంబ్లీలో లేకుండా పోయింది. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తాననడం ఎప్పుడూ చూడలేదు. సంప్రదాయాలను మరిచి ప్రతిపక్ష హోదా ఇవ్వాలనడం సమంజసమా? ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సింది మేం కాదు.. ప్రజలు.

## తెలంగాణకు ఎక్కడ అడ్డుపడ్డానో రుజువు చేయగలవా

### సిఎం వ్యాఖ్యలపై మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్:** రేవంత్ రెడ్డికి దమ్ము ఉంటే తాను ఎప్పుడు ఎక్కడ తెలంగాణకు అడ్డుపడ్డానో రుజువు చేయాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. పదవుల కోసం పార్టీలు మారి కాళ్లు పట్టుకొనే వాడిని తాను కాదని తేల్చిచెప్పారు. ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వం రేవంత్ చేతిలో ఉంది.. ఆయన ఎలాంటి విచారణ చేస్తారో చేసి తమకు అప్పగించాలని కిషన్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తిగతంగా విమర్శలు చేయడం వల్లనే తాను గట్టిగా సమాధానం ఇవ్వాల్సి వస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. తన రాజకీయ జీవితంలో ఏనాడూ పదవుల కోసం పాకులాడలేదని స్పష్టం చేశారు. దేశం మీద భక్తితో, జెండా మీద గౌరవంతో బీజేపీలో మాములు కార్యకర్తగా వచ్చి ఈ స్థాయికి వచ్చానని అన్నారు. కేంద్రమంత్రి హోదాలో ఉన్న తనను పట్టుకొని తెలంగాణకు అడ్డుపడ్డ వ్యక్తి అంటూ మాట్లాడటం రేవంత్ దిగజారుడు తనానికి నిదర్శనమని మండిపడ్డారు. ఇలాంటి వ్యాఖ్యలు సరికాదన్నారు.

## మండలిలో వైసిపి ,టిడిపిల మధ్య మాటల యుద్ధం

ఇష్టం వచ్చినట్లుగా విద్యుత్ చార్జీలు పెంచారని అన్నారు. అలాగే ఉద్యోగాల కల్పన అంశంపై మండలిలో వైసీపీ.. టీడీపీ మధ్య మాటల యుద్ధం నడిచింది. గవర్నర్ ప్రసంగం అంశంలో తెలుగు.. ఇంగ్లీష్‌లో ప్రచురణల మధ్య తేడా ఉంది అంటూ గందరగోళం నెలకొంది. ప్రజలను ఇబ్బంది పెడుతూ సుపరిపాలన అని చెప్పడం కూటమి ప్రభుత్వానికి ఎంత వరకు సమంజసమని వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్సీ కల్యాణి ప్రశ్నించారు. గవర్నర్‌తో అబద్దాలు చెప్పించారని మండిపడ్డారు. నాలుగు లక్షల మంది ఉద్యోగాలు కల్పించామని స్పష్టంగా గవర్నర్ ప్రసంగంలో ఉందని వైసీపీ ఎమ్మెల్సీ అన్నారు.దీనిపై మంత్రి లోకేష్ స్పందిస్తూ.. 'మేము ఉద్యోగాలు ఇచ్చామని ఎక్కడా చెప్పలేదు.. ఉద్యోగ అవకాశాలు కల్పించామనే చెప్పాం.. నియమించామని చెప్పలేదు' అని స్పష్టం చేశారు. వైసీపీ సభ్యులు వాస్తవాలు మాట్లాడాలన్నారు. వాకౌట్ చేయొద్దని.. అన్నింటిపైనా చర్చిద్దామని తెలిపారు. ఇంగ్లీష్ మీడియం కావాలని అంటారు... మళ్ళీ ఇంగ్లీష్‌లో చెప్తే ఇబ్బంది అంటారని మంత్రి అన్నారు. గవర్నర్ ప్రసంగం తెలుగు అనువాదంలో తేడా ఉందని.. తప్పుంటే మార్చుకుంటామని చెప్ప ండి అని ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు.




(మొదటి పేజీ తరువాయి)

జాతర ఉత్సవాలలో పాల్గొనే భక్తుల వసతి సౌకర్యం కోసం చలువ పందిళ్లను ఏర్పాటు చేశారు. ప్రధాన ఆలయం, అనుబంధ ఆలయాలను విద్యుద్దీపాలతో అలంకరించారు. నిరంతర విద్యుత్ సరఫరా కోసం జనరేటర్లను సిద్ధంగా ఉంచారు. పారిశుధ్య నిర్వహణపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. ఆలయ పారిశుధ్య సిబ్బందితోపాటు తాత్కాలికంగా ఇతర ప్రాంతాల నుంచి పారిశుధ్య కార్మికులను రప్పించింది. చెత్త సేకరణకు ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసింది. పోలీసు అధికారులు పకడ్బందీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. మహాశివరాత్రి జాతర ఉత్సవాల సందర్భంగా ఆర్టీసీ సంస్థ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులను నడిపిస్తోంది. రాజరాజేశ్వరస్వామివారి ఆలయంతోపాటు అనుబంధ ఆలయాలకు రంగులు వేసి విద్యుద్దీపాలతో అలంకరించారు. ఆలయ అధికారుల తోపాటు రెవెన్యూ, మున్సిపల్, పోలీసు, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా విభాగం, సెస్, ఆర్అండ్‌బీ, వైద్య ఆరోగ్య శాఖ, ఆర్టీసీ, ఎక్సైజ్, అగ్నిమాపక విభాగం తదితర ముఖ్య శాఖల అధికారులు ఏర్పాట్లలో పాలుపంచుకున్నారు. జాతర ఉత్సవాల్లో ఇబ్బంది లేకుండా జరగడానికి వీలుగా ప్రత్యేక అధికారులను నియమించి ప్రాంతాలు, అంశాల వారీగా బాధ్యతలు కేటాయించారు. యాత్రికులకు వసతి సౌకర్యం, తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, క్యూలైన్ల క్రమబద్ధీకరణ, వాహనాల పార్కింగ్, బందోబస్తు తదితర ఏర్పాట్లు పూర్తయ్యాయి. జాతరకు వచ్చే భక్తులకు సమాచారం తెలియడానికి వీలుగా పట్టణంలో పలు చోట్ల జాతర ఏర్పాట్లకు సంబంధించిన వివరాలు, చిత్రాలతో కూడిన మ్యాపుల ఫ్లెక్సీ బోర్డులను ఏర్పాటు చేశారు.

మహాశివరాత్రి వేడుకలకు రాజన్న జిల్లాలోని శైవక్షేత్రాలు ముస్తాబయ్యాయి. శివరాత్రి సందర్భంగా శివభక్తులు భక్తి శ్రద్ధలతో గండదీపాన్ని వెలిగించి పరవశించి పోతారు. జిల్లాలోని శివాలయాలను ప్రత్యేకంగా అలంకరించారు. స్వయంభూ దేవస్థానాలు, పురతాన ఆలయాల్లో శివరాత్రి వేడుకలు సోమవారం ప్రారంభంకానున్నాయి. మంగళ, బుధ వారాల్లో కొనసాగనున్నాయి. మంగళవారం మహాశివరాత్రి వేడుకలను జరుపుకోనున్నారు. జిల్లాలో దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి లక్షలాది మంది భక్తులు తరలిరావడం మొదలైంది. శివాలయాల్లో ప్రత్యేక పూజలకు ఏర్పాట్లు చేశారు.

## పిసిసి అధ్యక్షుడిని కలిసిన లింగారావు

**మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్:**పట్టభద్రుల ఎన్నికల్లో ప్రచార భాగంగా హైదరాబాద్ నుంచి తిమ్మాపూర్ వెళ్తుండగా మార్గం మధ్యలో దుద్దెడ శివారిలో హరిత హొటల్లో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసరీ లింగారావు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పిసిసి ప్రెసిడెంట్ ను కలిసి పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అనీల్ యాదవ్ ను సన్మానించిన కల్లూరు యువత

**నేరేడుచర్ల( మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ) :**కల్లూరు గ్రామం నుండి తెలంగాణా రాష్ట్రం తరపున,71%ర్% జాతీయ స్థాయి కబడ్డీ టోర్నమెంట్ ఆడి,తిరిగి ఈరోజు మన కల్లూరు గ్రామానికి విచ్చేసిన సంకబుడ్డి అనిల్ యాదవ్ కి,మిర్యాలగూడెం రైల్వే స్టేషన్ లో ఘన స్వాగతం పలికిన కల్లూరు యువత అక్కడే ఘనంగా సత్కరించి అభినందించినారు కల్లూరు



గ్రామ యువత, భవిష్యత్ లో ఉన్నత స్థాయిలో ఉంటూ,కల్లూరు గ్రామాన్ని అంతర్జాతీయ స్థాయిలోకి తీసుకెళ్ళాలని, క్రీడారంగంలో దేశం గర్వించేలా నీ ప్రతిభను కనపర్చాలని,మనసారా కోరుకుంటూ అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బుడిగే సతీష్ కుమార్, చామకూరి వినోద్,చామకూరి పని కుమార్,అనంతు సతీష్,పుల్లెంల వీరస్వామి,బుడిగ వినయ్, కుక్కడపు మనోజ్,కటిగోల నవీన్, అనంతు వేణు, బత్తిని సంజయ్, తదితరులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## ఎన్నోఏళ్ల కల నెరవేరబోతున్న వేళ..

జారీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ మేరకు హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో లక్ష కార్డులను అధికారులు పంపిణీ చేయనున్నారు. కొత్త జిల్లాల ప్రకారం.. హైదరాబాద్- 285, వికారాబాద్ జిల్లా- 22 వేలు, నాగర్‌కర్నూల్ జిల్లా- 15 వేలు, నారాయణపేట జిల్లా- 12 వేలు, వనపర్తి జిల్లా- 6 వేలు, మహబూబ్‌నగర్ జిల్లా- 13 వేలు, గద్వాల్ జిల్లా- 13 వేలు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా- 6 వేలు, రంగారెడ్డి జిల్లా- 24 వేలు చొప్పున లక్ష కార్డులు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. మార్చి 8 తర్వాత అన్ని జిల్లాల్లో పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు అధికారవర్గాలు చెబుతున్నాయి. కాగా, 2014 నుంచి తెలంగాణలో నూతన రేషన్ కార్డులు జారీ చేయలేదు. ఈ పదేళ్లలో లక్షల మంది వివాహాలు చేసుకుని వేరుకాపురాలు పెట్టారు. ప్రభుత్వ పథకాలు ఏమైనా అందాలంటే రేషన్ కార్డులు కీలకం. కార్డులు లేక అనేక మంది సంక్షేమ పథకాలను కోల్పోయిన సందర్భాలూ అనేకం ఉన్నాయి. ఈ సమస్యను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజలకు నూతన కార్డులు జారీ చేస్తున్నట్లు తీపి కబురు చెప్పింది. ఇందులో భాగంగానే ఈ ఏడాది జనవరి 26న కూడా 16,900 కుటుంబాలకు రేషన్ కార్డులు మంజూరు చేశారు.

## ట్రిలియన్ డాలర్ల ఆర్థికశక్తిగా తెలంగాణ

మేము ఇంతకాలం ఉన్నత విద్యపై పెట్టుబడులు పెట్టాం. ఎందరో శాస్త్రవేత్తలు, శాస్త్ర, సాంకేతిక నిపుణులు, ఇంజినీర్ల సమూహాన్ని తయారు చేశాం. జీనోమ్ వ్యాలీని కూడా ఏర్పాటు చేసుకున్నాం. హైదరాబాద్ కోర్ అర్బన్ సిటీ ఏరియా సేవల రంగానికి ప్రాధాన్యమిస్తాం. హైదరాబాద్ లో ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీతోపాటు ఎన్నో భారీ ప్రాజెక్టులు చేపడుతున్నాం. దేశంలో ఇప్పుడు హైదరాబాద్ ఎలక్ట్రిక్ వాహనాల రాజధానిగా అవతరించింది. దేశంలోనే అత్యధిక ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు ఇక్కడే జరుగుతున్నాయి. 3,000 ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీలో ప్రవేశపెడుతున్నాం. కోర్ సిటీ వెలుపల ఔటర్ రింగ్ రోడ్డు నుంచి రీజనల్ రింగ్ రోడ్డు వరకూ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌ను అభివృద్ధి చేస్తాం. ప్రపంచంలోని అతిపెద్ద తయారీ కేంద్రాలలో ఒకటిగా దీన్ని నెలకొల్పుతాం. ప్రపంచం నలుమూలాల నుంచీ పెట్టుబడులను ఆహ్వానిస్తాం. ఓఆర్ఆర్.. ఆర్ఆర్ఆర్.. ఈ రెండు రింగ్‌లను రేడియల్ రోడ్లతో అనుసంధానిస్తాం. ఈ రహదారులకు ఇరువైపులా క్లస్టర్లను అభివృద్ధి చేస్తాం. తెలంగాణ భూ పరివేష్టిత రాష్ట్రం.

## గల్లంతైన వారి రక్షణకు చర్యలు

ప్రమాదం జరిగిన వెంటనే వేగంగా స్పందించామని మంత్రి పేర్కొ?న్నారు. ఇలాంటి ప్రమాదాల్లో రెస్క్యూ ఆపరేషన్స్ చేసే అనుభవం ఉన్న వాళ్ళను కూడా ఆహ్వానిస్తున్నాం.. మేము ఇంత చేస్తుంటే.. కొందరు చిల్లర రాజకీయం చేస్తున్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి దుయ్యబట్టారు. కాళేశ్వరంలో ఏడుగురు చనిపోతే మేము మాట్లాడలేదు.. శ్రీశైలం పవర్ ప్లాంట్ లో కూడా ఎనిమిది మంది చనిపోతే కూడా ఏనాడు మాట్లాడలేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగిన ప్రమాదం దురదృష్టకరమని అభిప్రాయపడ్డారు. దేశంలోనే గొప్ప ప్రాజెక్టు ఇది.. 45 కి.మీలలో 30 కి.మీ పూర్తి అయ్యిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రతిపక్షాలు మినిమం సెన్స్ లేకుండా మాట్లాడుతున్నాయి.

## చికెన్‌గున్యా వ్యాక్సిన్ తయారీకి

వ్యాక్సిన్‌ను అందించాలన్న ఉద్దేశంతో ఈ ప్రాజెక్టు చేపడుతున్నారు. బవేరియన్ కంపెనీతో కుదిరిన వ్యూహాత్మక ఒప్పందంపై .. హైదరాబాద్‌కు చెందిన బయోలాజికల్ కంపెనీ పత్రికా ప్రకటనలో పేర్కొన్నది. ఒప్పందంలో భాగంగా తొలుత టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ జరగనున్నది. ఆ తర్వాత వ్యాక్సిన్ ఉత్పత్తి ప్రక్రియ జరుగుతుంది. దిగువ, మధ్య ఆదాయ దేశాలకు వ్యాక్సిన్ సరఫరా చేయాలన్న టార్గెట్‌తో రెండు ఫార్మాల కంపెనీలు డీల్ చేసుకున్నాయి. టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ తర్వాత.. రెగ్యులేటరీ ఆమోదం కోసం కంపెనీ ప్రయత్నించనున్నది. ఆ తర్వాత కమర్షియల్‌గా చికెన్ గున్యా వ్యాక్సిన్‌ను ఉత్పత్తి చేస్తారు. హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీలో ఉన్న ఉత్పత్తి కేంద్రంలోనే వ్యాక్సిన్ తయారీ జరగనున్నది. బయోలాజికల్-ఈ సంస్థ దీని ద్వారా కొత్తగా 300 కొత్త ఉద్యోగాలను కల్పించనున్నది. చికెన్ గున్యా వ్యాక్సిన్‌ను ప్రపంచ దేశాలకు అందించాలన్న ఉద్దేశంతో ప్రాజెక్టును చేపట్టినట్లు బీఈ వెల్లడించింది. అమెరికాలో చికున్ గునియా వ్యాక్సిన్‌కు ఆమోదం దక్కింది. 12 ఏళ్ల వయసు పిల్లలు కూడా అక్కడ ఆ వ్యాక్సిన్ ఇస్తున్నారు. బవేరియన్ నార్డిక్ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకోవడం సంతోషంగా ఉన్నట్లు బయోలాజికల్ ఈ లిమిటెడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మహిమా ధాట్ల తెలిపారు. దిగువ, మధ్య ఆదాయ దేశాల ప్రజలకు చికెన్ గున్యా వ్యాక్సిన్‌ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు. వ్యాక్సిన్ ఉత్పత్తి విధానం, సక్సెస్‌ఫుల్ ట్రాక్ రికార్డు వల్ల.. బవేరియన్ నార్డిక్ కంపెనీతో ఒప్పందం కుదర్చినట్లు ఆమె తెలిపారు. తమ కంపెనీ వద్ద ఉన్న అడ్వాన్స్‌డ్, నిష్ణాత తయారీ టెక్నాలజీతో.. పేద దేశాల ప్రజలకు వ్యాక్సిన్‌ను అందించనున్నట్లు ఆమె వెల్లడించారు.

## హైదరాబాద్‌లో మోగుతున్న డేంజర్ బెల్స్

మారాయి. సనత్‌నగర్‌లోని ఎయిర్ క్వాలిటీ ప్రమాదకర స్థాయికి చేరుకుంది. సోమవారం (ఫిబ్రవరి 24న) రోజున ఏకంగా 431 ఏక్యూఐ నమోదైంది. సోమవారం మధ్యాహ్నం 3.05 గంటల ప్రాంతంలో ఈ వ్యాల్యూ నమోదైనట్టు పేర్కొన్న టీటీపీసీబీ అధికారులు.. క్రమంగా ఈ లెవెల్స్ తగ్గుతూ వచ్చినట్టు తెలిపారు. మరోవైపు.. నగరంలో సగటున 108 ఏక్యూఐ నమోదైనట్టు అధికారులు తెలిపారు. మరోవైపు.. జూపార్క్‌లో 135, పటాన్ చెరువులో 112 తప్ప గ్రేటర్లో గాలి నాణ్యతను సూచించే 14 స్టేషన్లలో ఎక్కడా 100 ఏక్యూఐ దాటలేదని అధికారులు స్పష్టం చేశారు.

## మార్చ్ 2 కు వనపర్తికీ రానున్న సీఎం.రేవంత్ రెడ్డి



**వనపర్తి. జిల్లా 25. ప్రజా ప్రతినిధి:** మంగళవారం ముఖ్యమంత్రిని కలిసిన నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్.మల్లురవి, వనపర్తి నియోజకవర్గం శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి. వనపర్తి లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు భూమి పూజలు చేయనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి. వచ్చే నెల మార్చ్ 2వ తేదీన ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎన్ముల రేవంత్ రెడ్డి, వనపర్తి నియోజకవర్గానికి రానున్నట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఈ క్రమంలో మంగళవారం నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్.మల్లురవి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, సీఎంరాక సందర్భంగా వనపర్తిలో చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ప్రతిపాదనలను వారు ముఖ్యమంత్రికి అందజేశారు. ముఖ్యమంత్రి రాకతో వనపర్తిలో దాదాపు 1000 కోట్ల రూపాయలకు సంబంధించిన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరగనున్నట్లు వారు పేర్కొన్నారు.

## కుటుంబ సర్వేలో భాగంగా పరిశీలనకు చేర్యాలకు వచ్చిన బీసీ కమిషన్ మెంబర్ బాలలక్ష్మి





**మనప్రజాప్రతినిధి//చేర్యాల:** చేర్యాల పట్టణంలోని మున్సి పల్ ఆఫీసుకు బీసీ కమిషనర్ మెంబర్ బాల లక్ష్మీ రావడం జరిగింది.కుటుంబ సర్వే గురించి ఏ రకంగా సర్వే జరుగుతుందని మున్సిపల్ అధికారులను అడగడం జరిగింది కుటుంబ సర్వేలో నమోదు కాని వారి వివరాలు నమోదు చేసుకునే విధంగా వారికీ అవగాహన కల్పించాలని సూచించారు కుటుంబ సర్వేను నూటికి నూరు శాతం పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉన్నదని దానికి మున్సిపల్ అధికారులు దృఢ సంకల్పంతో పని చేయాలని సూచించారు ఇంకా ఈ కార్యక్రమంలో ఇమ్యునరేటర్లు, ఆర్పీలు, సూపర్వైజర్లు, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ను కలసిన అజ్జు యాదవ్





**మనప్రజాప్రతినిధి//సిద్దిపేట జిల్లా:** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సిద్దిపేట నుండి కరీంనగర్ వెళ్తున్న టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్న మరియు రాష్ట్ర మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ అన్న సిద్దిపేట నియోజకవర్గం చెర్లఅంకిరెడ్డిపల్లి గ్రామ స్టేజి వద్ద కలిసినా కాంగ్రెస్ యువనేత అజ్జు యాదవ్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ సిద్దిపేట జిల్లా కార్యదర్శి చిక్కుడు అనిల్ కుమార్ మరియు చెర్లఅంకిరెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు.

## సత్తుపల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల వార్షికోత్సవం





**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ ఫిబ్రవరి 25:** ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలో మంగళవారం రోజు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల సత్తుపల్లి నందు కాలేజి వార్షికోత్సవం మరియు ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు పార్టీ ఘనంగా జరిగింది,ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ డాక్టర్ బి. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ద్వితీయ సంవత్సర విద్యార్థినీలు చాలా క్రమశిక్షణతో పై చదువులు చదివి ప్రతిఒక్కరూ ఉన్నత స్థితిలో ఉండాలని, ప్రతిఒక్కరూ సమాజ సేవ చేయాలని తెలియజేసారు,ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి. భాగ్యలక్ష్మి, లలితమ్మ, ప్రమీల, వనజరాణి, కల్పన, సత్యనారాయణ, కృష్ణవేణి, వెంకటేశ్వరావు, జబీనా, సంధ్యారాణి, ప్రియాంక, వెంకటేశ్వర్లు, సీత పాల్గొన్నారు.

# నరేందర్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి

### జిల్లా అధ్యక్షులు విజయ కుమార్

**మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్:** ఈనెల 27 తేదీన జరుగునున్న ఉమ్మడి మెదక్, నిజాంబాద్, అదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గం బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ అల్ఫోర్స్ ఊటూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని లక్ష్యంతో టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ గారి పిలుపుమేరకు గజ్వేల్ నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని మండలాల్లో ప్రచారం చేయడం జరుగుతుందని అందులో భాగంగా కొండపాక మండల కేంద్రంలో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నరేందర్ రెడ్డి ని ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 35 ఏళ్లుగా విద్యారంగంలో ఉంటూ




రాష్ట్రంలో 54 విద్యాలయాలను స్థాపించి తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ప్రపంచ ప్రమాణాలు పాటిస్తూ వేలాదిమంది విద్యార్థులకు విద్యను అందిస్తున్నారన్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీస్సులతో ఎమ్మెల్సీగా పోటీ చేయనున్నారు అన్నారు, ప్రతి ఏడాది వందలాది మంది పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తూ విద్యాసంస్థల్లో సుమారు 5000 మందికి ప్రత్యేకంగా 2000 వేల కుటుంబాలకు పరోక్షంగాను ఉపాధి కల్పిస్తున్నారన్నారు, రెండు మార్లు ప్రైవేటు జూనియర్ కళాశాల రాష్ట్ర అధ్యక్షులుగా సేవలు అందించారు అన్నారు, ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి ఓటు వేసేలా అందరు కృషి చేయాలన్నారు, నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తే ఉద్యోగుల నిరుద్యోగుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటారన్నారు, నరేందర్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఏకతాటిపై సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేశం, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు రవీందర్ గౌడ్, తిమ్మారెడ్డిపల్లి గ్రామ అధ్యక్షులు బ్రహ్మం, సీనియర్ నాయకులు నాగరాజు, ఎర్ర బిక్షపతి, ఎన్ ఎస్ యు ఐ జిల్లా కార్యదర్శి కొమ్ము భాను, నాయకులు కిషన్, సంజీవ్, కర్ణాకర్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## నూట డెబ్బెయి మొబైల్ ఫోన్లను బాధితులకు అందసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

### ఎస్పీ కార్యాలయం సిఇఐఆర్ పోర్టల్ ద్వారా భాధితుల మొబైల్ ఫోన్లను రికవరీ చేసిన పోలీస్ అధికారులు,సిబ్బందిని ప్రశంసించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్







**మనప్రజాప్రతినిధి//కొత్తగూడెం జిల్లా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న భాదితులకు సిఇఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి తిరిగి వారికి అందజేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలియజేసారు.జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో సిఇఐఆర్ పోర్టల్ ద్వారా అందుకున్న ఫిర్యాదుల తో బాధితులు కోల్పోయిన మొబైల్ ఫోన్లను కనిపెట్టడం జరిగితుందన్నారు.గత రెండు నెలల వ్యవధిలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న నూట డెబ్బెయి మంది భాధితుల కు మంగళవారం రోజు జిల్లా ఎస్పీ కార్యాలయంలో తిరిగి ఫోన్లను అప్పగించడం జరిగింది.మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులు వెంటనే సిఇఐఆర్ పోర్టల్ లో ఆన్లైన్ ద్వారా అడిగిన అన్ని రకాల వివరాలను కచ్చితంగా నమోదు చేసుకుంటే సంబంధిత పోలీస్ స్టేషన్ నుండి తిరిగి వారి మొబైల్ ఫోన్లను ట్రాక్ చేసి కనిపెట్టడం జరుగుతుందని తెలియజేశారు. కావున ఎవరైనా తమ మొబైల్ దొంగిలించబడినా,పోగొట్టుకున్నా వెంటనే సిఇఐఆర్ పోర్టల్ ద్వారా తిరిగి వారి మొబైల్ ఫోన్లను పొందవచ్చునని తెలిపారు. పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న తమ మొబైల్ ఫోన్ వివరాలను పొందుపరిచి ఫిర్యాదు చేయగలిగితే అట్టి ఫోన్లను సులభంగా కనిపెట్టవచ్చని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు. పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను అవతల వ్యక్తి వినియోగించాలని ప్రయత్నించి నప్పుడు మాత్రమే అట్టి మొబైల్‌ను ట్రేస్ చేయగలమని అన్నారు.ఈ సందర్భంగా బాధితుల మొబైల్ ఫోన్లను కనిపెట్టి వారికి అందజేయడంలో కృషి చేసిన జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని ఎస్పీ అభినందించారు.అనంతరం వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు,ఐటి సెల్ ఇంచార్జి సీఐ నాగరాజు రెడ్డి మరియు ఐటి సెల్ సభ్యులు విజయ్, నవీన్,మహేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల ప్రభుత్వం కాంగ్రెస్

### నిరుపేదల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం
### కాంగ్రెస్ పార్టీ రాష్టనాయకులు
### నాగపురి కిరణ్ కుమార్
### వేచరేణి గ్రామ మాజీ సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుని కుటుంబానికి రెండు లక్షల యాభై వేల రూపాయలు ఎల్ ఓ సీ అందజేత

**మనప్రజాప్రతినిధి//జనగామ:** జనగామ నియోజకవర్గం చేర్యాల మండలం వేచరేణి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు తాళ్లపల్లి వెంకటేష్ గౌడ్ తల్లి అనారోగ్యం తో బాధపడుతుండగా, ఇట్టి విషయం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ దృష్టికి రాగా, బీసీ



సంక్షేమం రవాణాశాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ తెలుపగా, వెంటనే స్పందించి రెండులక్షల యాభై వేల రూపాయల ఎల్ ఓ సి మంజూరు చేయించారు. అట్టి ఎల్ ఓ సి మంజూరు పత్రాన్ని మాజీ సర్పంచ్ వెంకటేష్ గౌడ్ కు నాగపురి కిరణ్



కుమార్ అందజేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ ఫండ్ ని మంజూరు చేయించిన మంత్రి పొన్నం ప్రభాకర్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు అలాగే నాగపురికిరణ్ కుమార్ కి ధన్యవాదాలు తెలిపారు.

## గుడిమల్లం బైపాస్ రోడ్డు ప్రారంభించిన.. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల..

**మనప్రజాప్రతినిధి//ఏర్పేడు మండలం:** పాపా నాయుడు పేట.. గుడిమల్లం వెళ్ళు బైపాస్ రోడ్డు ప్రారంభించిన మన ప్రియతమ ఎమ్మెల్యే శ్రీ బొజ్జల సుధీర్ రెడ్డి మరియు దేవస్థాన కమిటీ అధ్యక్షుడు బతల గిరి నాయుడు,టీడీపీ నేతలుచిరంజీవి నాయుడు పెరం ధనంజయ నాయుడు నాగరాజు నాయుడు ,రాస్ వెంకటరత్నం నాయుడు, నిరంజన్ బాబు నాయుడు ,కృష్ణప్ప మొదలి , ముని రెడ్డి ,అర్జున్ బాబు రవి కుమార్, జాఫర్ రోశయ్య విజయ్ సురకని శ్రీను, తంబ మురుగప్ప , స్టార్ కృష్ణ సీతాపతి విక్రమ్,లోకేష్ తదితరులు పాల్గొన్నారుపాపా నాయుడు



పేట.. గుడిమల్లం వెళ్ళు బైపాస్ రోడ్డు ప్రారంభించిన మన ప్రియతమ ఎమ్మెల్యే శ్రీ బొజ్జల సుధీర్ రెడ్డి గారు మరియు దేవస్థాన కమిటీ అధ్యక్షుడు బతల గిరి నాయుడు ,టీడీపీ నేతలుచిరంజీవి నాయుడు పెరం ధనంజయ నాయుడు నాగరాజు నాయుడు , రాస్ వెంకటరత్నం నాయుడు, నిరంజన్ బాబు నాయుడు ,కృష్ణప్ప మొదలి ,ముని రెడ్డి ,అర్జున్ బాబు రవి కుమార్, జాఫర్ రోశయ్య విజయ్ సురకని శ్రీను, తంబ మురుగప్ప స్టార్ కృష్ణ,సీతాపతి విక్రమ్,లోకేష్ పాల్గొన్నారు

## ఆర్టీవో పేరుతో దారిదోపిడి చేస్తున్నది ఎవరు ప్రభుత్వ అధికారుల? నకిలీల?

**మన ప్రజా ప్రతినిధి, వరంగల్, ఫిబ్రవరి 25:** వరంగల్ జిల్లాలోని పంత్తిని గ్రామం దగ్గర రోడ్డు మధ్యలో వారం క్రితం చెకింగ్ జరిపిన అధికారులు నకిలీనా ప్రభుత్వ అధికారిన ఆర్టీవో పేరు చెప్పి హెూండా రెడ్ కలర్ కార్ లో ఉన్న వ్యక్తులు ఇద్దరు పోలీస్ డ్రెస్ లో ఉండగా మరొకరు సివిల్ డ్రెస్ లో ఉన్నారు చెకింగ్ పేరుతో ఖమ్మం హైవే వెహికల్స్ ను ఆపుతున్న క్రమంలో బులెరా బండి నడిపే వ్యక్తిని ఆపి చెకింగ్ పేరుతో బండి పేపర్లు స్లాబ్ అయ్యాయి డేట్ ఎక్స్పరి అయింది అని బెదిరించిన అధికారులు సదరు డ్రైవర్ నేను మళ్ళీ పేపర్ రెన్యువల్ చేపించుకుంటా అని




ఎంత మొరపెట్టుకున్న వినని అధికారులు చివరిగా 5000 కడితే గాని బండి వదలని ఆర్టీవో ప్రభుత్వ అధికారుల లేదా డూప్లికేట్ గాళ్లు బండి నడిపే డ్రైవర్ కు లైసెన్సు లేకున్నా బండి పేపర్ లేకుండా ఉంటే ప్రభుత్వ అధికారులు పోలీసు మరియు విజిలెన్స్ ఆర్టీవో అధికారులు ఎవరైనా సరే పట్టుకున్నటువంటి బండిమీద ఫైన్ వేయాలి కానీ నాలాంటి పేదవాడు పొట్టకూటి కోసం ఇలా రోజు బండి నడుపుకునే వ్యక్తుల దగ్గర దారి దోపిడీ చేయడం ఇది చాలా అమానుషం అంటూ మంగళవారం తన బండి పేపర్స్ రెన్యువల్ చేపించుకున్న బాధితుడు

# ఇండ్లు లేని పేదలకు ఇండ్లు ఇవ్వాలి

### కొమ్ము సురేష్ కుమార్ బీజేపీ సీనియర్ నాయకులు

**కొత్తకోట25మనప్రజాప్రతినిధి. వనపర్తి. జిల్లా:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ నుంచి ఇప్పటివరకు పేదవారి గృహ నిర్మాణం కలగానే మిగిలిపోయింది.తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ఇప్పటికి 12 సంవత్సరాలు పూర్తయిన పేదవాని కల కలగా నే మిగిలి పోయింది.గత టిఆర్ఎస్ నుండి బిఆర్ఎస్ గా మారిన పార్టీ పేద సామాన్య ప్రజలను మరచి.ధనికులకు భూస్వాములకు ఆ పార్టీ కార్యకర్తలకు తెలంగాణ ఆర్థిక వనరులను దోచిపెట్టింది.ప్రజలు విసుకు వచ్చి.ఈ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారు.మీ ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికీ 14 నెలలు పూర్తవుతుంది.ఈ రాష్ట్రంలో ఇల్లు లేని వారికి ఇండ్లు ఇవ్వలేకపోతున్నారు.గత ప్రభుత్వం ప్రజా అగ్రహాన్ని గురైన




సంగతి మర్చిపోవద్దు. ఒంటెద్దు పోకడలు పోకుండగా ఇండ్లు లేని పేదలకు పక్క గృహ నిర్మాణాన్ని చేపట్టండి.గత ప్రభుత్వం లాగా ఊరించి ఊరించి ప్రజల్ని ఇబ్బంది పెట్టొద్దు.మా ఊరు గురించి ఇంత పెద్ద కొత్తకోట మున్సిపాలిటీలో గత 10 సంవత్సరాల కాలంలో, ఒక ఇల్లు వచ్చిన దాఖలు లేవు.కనీసం మీ ప్రభుత్వం లోనైనా గృహ నిర్మాణం చేపడతారేమో. అనుకున్నాము కానీ మీరు కూడా దొరగారి పాటనే పాడుతున్నారు. ప్రజలు తెలివైన వాళ్ళు గుర్తించాలి.ప్రజలు మిమ్మల్ని ఏం చేయ్యాక పోవచ్చు కానీ భారత రాజ్యాంగం కల్పించిన గొప్ప ఆయుధం ఓటు వారితో ఉంది. అదే. ఓటు హక్కు సామాన్య మధ్యతరగతి కుటుంబాలు ఓటుతోనే సమాధానం ఇస్తారు. దయచేసి మీరు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చండి. నెరవేర్చాలి లేదంటే తగిన సమయంలో ప్రజలే న్యాయ నిర్నేతలు.

## రాచమళ్ళ కు నివాళి అర్పించిన ఎంపి ఆర్.ఆర్.ఆర్.!

**పాఠాలు నేర్పిన గురువు కృష్ణమూర్తి:మువ్వా!**



**సత్తుపల్లి,రూరల్ ,ఫిబ్రవరి 25,మన ప్రజాప్రతినిధి న్యూస్:-** మాజీ సర్పంచ్ రాచమళ్ళ కృష్ణమూర్తి ఆశయాల సాధనకు కృషి చేయాలని ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి అన్నారు. మంగళవారం సత్తుపల్లి మండల పరిధిలోని గంగారం గ్రామంలో రాచమళ్ళ గృహానికి వెళ్లి కృష్ణమూర్తి చిత్రపటానికి పుష్పాలు వేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులకు సంతాప, సానుభూతి తెలిపారు.ఆర్.ఆర్.ఆర్. తో పాటు ఇరిగేషన్ శాఖ ఛైర్మన్ మువ్వా విజయబాబు, మానస నాని,మట్టా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.మువ్వా విజయబాబు మాట్లాడుతూ ఎందరికో పాఠాలు చెప్పిన గురువు కృష్ణమూర్తి అని కొనియాడారు.

## స్వచ్ సర్వేక్షన్ అవగాహన సదస్సు నిర్వహించిన కమిషనర్ భాస్కర్ రెడ్డి







**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ కీసర :**మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం పురపాలక సంఘం పరిధిలో మున్సిపల్ కమిషన్ గారి అధ్వర్యంలో నాగారం లోని ఎం వై ఆర్ ఫంక్షన్ హాల్ లో స్వచ్ సర్వేక్షన్ అవగాహన సదస్సు నిర్వహించటం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కమిషనర్ ప్రసంగిస్తూ ప్రతి ఒక్కరూ స్వచ్ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగస్వామి అయ్యి చెత్త మరియు ప్లాస్టిక్ రహిత పురపాలక సంఘంగా తీర్చిదిద్దుటకు స్థానిక ప్రజలందరు కృషిచెయ్యాలని తెలిపారు.ఈ కార్యక్రమములో కమిషనర్ ఎస్.భాస్కర్ రెడ్డి ,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుధర్శనం రఘు.డిఆర్సిసి కన్సల్టెంట్ కార్తీక్ , మహిళా స్వశక్తి సంఘాలూ ,మున్సిపల్ సిబ్బంది మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## తాగునీటి కొరత లేకుండ సరఫరా చేయాలి కమిషనర్ వసంత




**మన ప్రజా ప్రతినిధి జన్మదిన పత్రిక మేడ్చల్ జవహర్ నగర్ :**జవహర్ నగర్ మునిసిపల్ కార్యలయం నందు మునిసి పల్ కమీషనర్ ఎన్ వసంత రానున్న వేసవి కాలం దృష్ట్యా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలో ప్రజల కు ఎటువంటి నీటి కొరత లేకుండా సరిపడ నీటిని సరఫరా చేయవలసినదిగా మరియు ఎటువంటి వాటర్ పైప్స్ లీకేజ్ లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మునిసిపల్ డి ఇ మాధవ చారి కి, హెచ్ఎండబ్ల్యుఎస్ఎస్ మేనేజర్ కౌశిక్ మరియు మునిసిపల్ వాటర్ మాన్ లకు సమావేశం ఏర్పాటు చేసి తెలియజేసిన కమిషనర్ వసంత.

## విద్యార్థుల స్వయం స్వరిపాలన దినోత్సవం



**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :** సిరిసినగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులు స్వయంపాలన దినోత్సవం జరుపుకున్నారు. విద్యార్థులందరూ ఉపాధ్యాయులుగా వ్యవహరించి కింద తరగతి విద్యార్థులకు పాఠాలు బోధించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పుల్ల అర్చన, జిల్లా విద్యాశాఖ అధికారిగా భాను ప్రసాద్, ఉప విద్యాశాఖ అధికారిగా మేకల పూజిత, విద్యార్థులంతా సబ్జెక్టుకు టీచర్గా వ్యవహరించారు, ఉపాధ్యాయులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెద్దవిటల్ అభినందించారు. ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులంతా తమ అనుభవాలను వ్యక్తం చేశారు.

## శ్రీపాల్ రెడ్డి గెలుపు ద్వారా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం : చిత్తలూరి ప్రసాద్ రాష్ట్ర పి. ఆర్. టి. యు. టి ఎస్ నాయకులు





**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ ఫిబ్రవరి 25:**వరంగల్ -ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికలలో పి ఆర్ టి యు టి ఎస్ అధికార అభ్యర్థి 23 సంఘాలు బలపరిచిన పింగిలి శ్రీపాల్ రెడ్డి గెలుపు ద్వారా మాత్రమే ఉపాధ్యాయ అధ్యాపక సమస్యలు పరిష్కారం అవుతాయని పిఆర్టియు టిఎస్ అధికారిక మాస పత్రిక సబ్ ఎడిటర్, రాష్ట్ర నాయకులు చిత్తలూరి ప్రసాద్ పేర్కొన్నారు.మంగళవారం సత్తుపల్లి పట్టణంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగాఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయ ఓటర్ లను ఇంటి వద్ద కలిసి అభినందించి అనంతరం ప్రసాద్ మాట్లాడుతూ దేశ చరిత్రలో ఏ ఉపాధ్యాయ ఉద్యోగ సంఘ నాయకుడు సమస్య పరిష్కారం కోసం చేయని సాహసం, ముఖ్యంగా 30% ఫిట్మెంట్ తో పి అర్ సి ప్రభుత్వం ప్రకటించకపోతే తన ఉద్యోగానికి రాజీనామా చేస్తానని ప్రకటించి సాధించిన సమర్థవంతమైన నాయకుడు శ్రీపాల్ రెడ్డి అని, అదే విధంగా ఉపాధ్యాయులకు ఎన్నో సంవత్సరాల నుండి ఎదురు చూస్తున్న ఉపాధ్యాయుల పదోన్నతులు బదిలీలు షెడ్యూలు విడుదల చేపిస్తానని లేకుంటే ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు అడగనని చెప్పి,ప్రభుత్వాలను ఒప్పించి, మెప్పించి, షెడ్యూల్ ను విడుదల చేయించి పదోన్నతులు, బదిలీలు పూర్తి చేయించిన ఘనత శ్రీపాల్ రెడ్డి ది అని ప్రసాద్ తెలిపారు. ఎన్నిక లో ఆయన గెలుపు ద్వారా వివిధ యాజమాన్యాలలోని ఉపాధ్యా యుల అధ్యాపకుల 20 డిమాండ్లు శాసనమండలిలో ప్రభుత్వా నికి తెలియపరచి ఒప్పించి పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ సీనియర్ నాయకులు, విశ్రాంత ఉపాధ్యాయులు ఏఎల్ కేశవరెడ్డి, బొల్లు మల్లయ్య మైలమాల అబ్రహాము, బజ్జూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆదేశాలతో కదిలిన యంత్రాంగం

**వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదకు కు అభినందనలు తెలిపిన బి.ఎస్.పి బాస్కె నాగరాజు**





**వరంగల్, ఫిబ్రవరి 25( మన ప్రజా ప్రతినిధి ) :**సోమవారం బహుజన్ సమాజ్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు బస్కె నాగరాజు కలెక్టర్ కి జక్కులొద్ది గ్రామంపై ఇచ్చిన కంప్లైంట్ ఫలితంగా కలెక్టర్ ఆదేశాలతో మున్సిపాలిటీ ఎమ్ హెచ్ ఓ చే ఇంటింటి సర్వే చేయించి నిరుపేద అయినటువంటి వారికి త్వరలోనే బాత్రూమ్స్ కట్టిస్తానని చెప్పిన డబ్ల్యూఎంసి ఎమ్ హెచ్ ఓ వరంగల్ జిల్లా కలెక్టర్ కు ధన్యవాదాలు తెలుపుతూ వరంగల్ జిల్లా అధ్యక్షులు భాస్కర్ నాగరాజ్ బహుజన్ సమాజ్ పార్టీ అంటే ప్రజల సమస్యల కోసం పూర్తిస్థాయిలో బహుజనులందరి అయినటు వంటి ప్రజల కోసం పనిచేసే పార్టీ ఏకైక పార్టీ బహుజన సమాజ్ పార్టీ ఒక్కటే వ్యాఖ్యానించారు

## మహా శివరాత్రి జాతర నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులు ఆదేశించారు.

**మహాశివరాత్రి ఏడుపాయల వనదుర్గ అమ్మవారి జాతర ఘనంగా జరిగేందుకు**
**కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తి**
**గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని భక్తులకు అసౌకర్యం కలవకుండా విస్తృత ఏర్పాట్లు**







**మన ప్రజా ప్రతినిధి మెదక్ ఫిబ్రవరి 25:**ఏడుపాయల వనదుర్గ అమ్మవారి మహాశివరాత్రి సందర్భంగా జాతర ఏర్పాట్ల పై అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ ఆర్డీవో రమాదేవి, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి , డీఎస్పీప్రసన్న కుమార్ సంబంధిత జిల్లా అధికారులతో కలిసి ఏడుపాయల హరిత హెూటల్ నందు రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఏడుపాయల, ఫిబ్రవరి -25మహాశివరాత్రి జాతర ఆధ్యాత్మిక శోభతో ఘనంగా నిర్వహించేందుకు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం మెదక్ జిల్లా పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గ అమ్మవారి జాతర పరిసర ప్రాంతాలను వనదుర్గ అమ్మవారి పరిసర ప్రాంతాలను పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో జాతర ఏర్పాట్లపై సమీక్షించారు.ఫిబ్రవరి 26 నుంచి 28 వరకు 3 రోజుల పాటు ఏడుపాయల జాతర వేడుకలను అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నట్లు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా జాతర నిర్వహించాల్సి ఉంటుందని, నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి సన్నద్ధమయ్యే విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూలిఏడుపాయల అమ్మవారి క్షేత్రంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే జాతర ఆధ్యాత్మికంగా, దైవికంగా నిబంధనలు పాటిస్తూ, ఎక్కడ ఎలాంటి లోపాలు జరగకుండా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఏడుపాయల ఆలయంలో జరిగే పూజలలో ఎలాంటి లోపాలు ఉండకుండా చూడాలని, శాస్త్రపరంగా అమ్మవారి పూజలు ఘనంగా జరగాలని, భక్తులకు త్వరగా దర్శనం లభించే విధంగా చర్యలు తీసుకోవాలని, జాతర నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు ఏడుపాయల మహాశివరాత్రి జాతర సందర్భంగా ఎక్కువ బస్సు సర్వీసులు నడపాలని, జాతరకు ఎక్కువ భక్తులు వచ్చే అవకాశం ఉందని, భక్తుల రద్దీ ఆధారంగా డిపో మేనేజర్లు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ అవసరమైన రోడ్లలో అదనపు సర్వీసులు నడపాలని సూచించారు. జాతర సందర్భంగా వచ్చే భక్తులకు త్రాగునీటి ఇబ్బందులు కలక్కుండా ఎక్కడికక్కడ త్రాగునీటి సదుపాయాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఆలయ పరిసరంలో అపరిశుభ్రత కాకుండా మూడు షిఫ్ట్ లో పారిశుధ్య సిబ్బంది విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. జాతర సందర్భంగా వైద్య క్యాంపులు ఏర్పాటు చేయాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ముఖ్యమైన ప్రదేశాలలో అన్ని పందిళ్ళ వద్ద మంటలు ఆర్పే ఫైర్ యంత్రాలను ఏర్పాటు చేయాలని మంత్రి పేర్కొన్నారు. జాతరను పర్యవేక్షించేందుకు అన్ని శాఖల అధికారుల నోడల్ ఆఫీసర్ల సమన్వయంతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, భక్తుల కోసం ఎక్కడికక్కడ హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని భక్తులు మెచ్చేలా ఏర్పాటు చేసినట్లు వివరించారు.మత్స్య శాఖ ఆధ్వర్యంలో 150మంది గజ ఈతగాళ్లు2అగ్నిమాపక వాహనాలు, ఒక ద్విచక్ర వాహనం ఒక హాస్పిటల్ తో పాటు 10వైద్య శిబిరాలు, 4 అంబులెన్స్ లు, 251మంది వైద్య సిబ్బందివివిధ ప్రాంతాల నుండి ఆర్టీసీ 400 బస్సులు, టేకుల గడ్డ బస్టాండ్ నుండి 10 ఉచిత మినీ బస్సులుఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో 9 సంచార బృందాలు, 2 చెక్ పోస్టులు, 144 త్రాగునీటి నల్లాల యూనిట్లు, 476 శౌచాలయాలు, 12 జల్లు స్నానాలు, 27 ట్యాంకర్లు సిద్ధంచెత్త సేకరణ కోసం 598 మంది పారిశుధ్య కార్మికులు 8 ట్రాక్టర్లు, 5 ఆటోలు సిద్ధం చేశారుపోలీసు బందోబస్తు...జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ముగ్గురు డీఎస్పీలు, 20మంది సీఐలు, 61మంది ఎస్సైలు, 45మంది ఏఎస్సైలు, 96మంది హెడ్ కానిస్టేబుళ్ళు, 301మంది కానిస్టేబుళ్లు, 91మంది మహిళా కానిస్టేబుళ్లు, 252మంది హెూంగార్డులు, 14మంది మహిళా హెూంగార్డులు మొత్తం 883మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారని తెలిపారు.

## మాజీ మంత్రి నిమ్మ రాజా రెడ్డి ఆస్తుల విషయంలో రచ్చకెక్కిన వారసుల ఆస్తుల తగాదాలు






**మనప్రజాప్రతినిధి//చేర్యాల :**చేర్యాల పట్టణంలోని స్వర్గీయ మాజీ మంత్రి నిమ్మ రాజారెడ్డి వారసుల ఆస్తి తగాదాలు తారస్థాయికి చేరుకున్నాయి చేర్యాల మండల కేంద్రంలోని ఆకునూరు గ్రామ శివారులో గల పదిహేడు ఎకరాల ఇరవై తొమ్మిది గుంటల భూమి మరియు మా ఆస్తుల విషయం కోర్టులో కేసు ఉండగానే నిమ్మ రాజిరెడ్డి కుమారుడు ప్రభాకర్ రెడ్డి అన్యాయంగా ఈరోజు వేరే వాళ్లకు అమ్మి రిజిస్ట్రేషన్ చేయడం జరిగినదని మీడియా ముందు వాపోయారు ఆ ఆస్తిలో నాకు వాటా ఉండగా ప్రభాకర్ రెడ్డి అమ్ముకోవడం దుర్మార్గపు చర్య అని రాజీవ్ రెడ్డి అన్నారు మా తాత సంపాదించిన ఆస్తిలో నాకు ఎనిమిది ఎకరాల పదహారు గుంటల భూమి రావాల్సిందిగా మా బాబాయ్ అక్రమంగా వేరే వాళ్లకు అమ్మి రిజిస్ట్రేషన్ చేస్తున్నాడు అని ఈ విషయమై ఎమ్మార్వో ఆఫీస్ కి వచ్చి ఎమ్మార్వో ని వివరణ కోరగా ఆస్తి విషయం కోర్టులో ఉన్న కోర్టు నుండి మాకు ఎలాంటి సమాచారం లేదని అందుకే రిజిస్ట్రేషన్ చేస్తున్నామని చెప్పారు ఇందులో మాకు ఎలాంటి సంబంధం లేదని మేము చట్ట ప్రకారమే చేస్తున్నామని చెప్పారు అన్నారు మా ఆస్తుల విషయంలో కొమ్మూరి ప్రతాపరెడ్డి తన అధికారం అధికారుల అండదండలతో మా బాబాయి తో కలిసి నాకు అన్యాయం చేస్తున్నాడని అన్నారు మా బాబాయి మా ఆస్తి అమ్మే విషయంలో ప్రతాపరెడ్డి పాత్ర కూడా ఉన్నదని అన్నారు ఇదే విషయమై సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మల్లారెడ్డి మాట్లాడుతూ కొమ్మూరు ప్రతాపరెడ్డి తన అధికార ముతో ఇలాంటి ఆస్తి తగాదాల విషయంలో తల దూర్చి ఆస్తులు అమ్మి పెడుతున్నాడని అలాగే ప్రభాకర్ రెడ్డి తో కలిసి నిమ్మ రాజీవ్ రెడ్డికి అన్యాయం చేస్తున్నారని అన్నారు జనగామ నియోజకవర్గంలో భూ కబ్జాలకు దౌర్జన్యాలకు పాల్పడుతున్నాడని ఇప్పటికైనా కాంగ్రెస్ పెద్దలు ప్రతాపరెడ్డిని పార్టీ నుండి తీసివేయాలని లేనిపక్షంలో ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ పార్టీ దెబ్బతింటుందని అన్నారు ఇలాగే జరిగితే ప్రజలు తిరగబడే అవకాశం ఉంటుందని హెచ్చరించారు